

keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

శుక్రవారం 24, మార్చి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## పంట నష్టపోయిన అన్నదాతలకు

# ఎకరాకు రూ.10 వేలు

## పునరావాస సాయం ప్రకటించిన సీఎం కేసీఆర్

- రావినూతల, గార్లపాడు గ్రామాల్లో పంట నష్టం క్షేత్రస్థాయిలో పరిశీలన
- రాష్ట్ర వ్యాప్తంగా 2లక్షల 22వేల ఎకరాల్లో పంట నష్టం





(ఖమ్మం-కెరటం న్యూస్):

ఇటీవలి అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేలు పునరావాస సహాయం అందజేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రావినూతల, గార్లపాడు గ్రామాల్లో పంట నష్టం క్షేత్ర స్థాయిలో పరిలీలన అనంతరం మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిలతో కలిసి రావినూతలలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాస్తవానికి రైతులకు ఇచ్చే దాన్ని నష్టపరిహారం అనరని, సహాయ పునరావాస చర్యలు అని అంటారని తెలిపారు. రైతులకు అండగా ఉంటూ, అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. గాలి వాన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 22వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. మొక్కజొన్న 1,29,446, వరి 72,709, మామిడి 8,865, ఇతర పంటలు అన్ని కలిసి 17,238 ఎకరాల్లో నష్టం జరిగింది. ప్రపంచంలోనే ఎక్కడా లేనటువంటి రైతు సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయన్నారు. ఫలితంగా వ్యవసాయం ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుని రైతులు స్థిరపడే పరిస్థితికి వస్తున్నారని, అప్పుల నుంచి కూడా తేరుకుంటున్నారని అన్నారు. వ్యవసాయం దండగ అని చెప్పే మూర్ఖులు ఇప్పటికీ చాలా మంది ఉన్నారని, ఈ మాటలు చెప్పేవాళ్లలో ఆర్థికవేత్తలు కూడా ఉన్నారని, కానీ మేం గర్వంగా చెబుతున్నాం ఇవాళ తెలంగాణ భారతదేశంలోనే నంబర్‌వన్‌గా ఉందన్నారు. మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కంటే కూడా అత్యధికంగా తలసరి ఆదాయం రూ.3,05,000తో మన రాష్ట్రం ఉందన్నారు. జీఎస్‌డీపీ పెరిగితేనే తలసరి ఆదాయం పెరుగుతుందని, జీఎస్‌డీపీ పెరుగుదలలో మిగతా 2లో..

# దేశానికి బీజేపీ ప్రమాదం

- సమాజానికి కమ్యూనిస్టులు అవసరం..
- కష్టజీవులకు అండగా ఉండేది వారే ..
- తమ్మినేని సూచనతో కౌలు రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని సీఎం ఆదేశం
- మోడీకి క్షణం పరిపాలించే అర్హత లేదు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



(ఖమ్మం బ్యూరో-కెరటం న్యూస్):

**దేశానికి బీజేపీ** రూపంలో తీవ్ర ప్రమాదం పొంచి ఉందనీ, శత్రువును ఐక్యంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్కుమార్ అన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా కష్టజీవులకు అండగా ఉండేది కమ్యూనిస్టులేనని స్పష్టం చేశారు.

మిగతా 3లో..

## పంట నష్టపోయిన అన్నదాతలకు

# ఎకరాకు రూ.10 వేలు





(మొదటిపేజీ తరువాయి..)

వ్యవసాయం పాత్రే అధికంగా ఉందన్నారు. కొన్ని సందర్భాల్లో ఈ వాటా 21శాతం ఉండగా, సరాసరి 16శాతం వరకు ఉందని సీఎం తెలిపారు. అద్భుతమైన వ్యవసాయ రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి చెందిందని, ఇది మనకు చాలా గర్వకారణమని తెలిపారు. రైతులు నిరాశకు గురికావద్దని, ప్రభుత్వం అండదండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇంకా అద్భుతమైన వ్యవసాయ రాష్ట్రంగా రూపుదాల్చాలని చెప్పారు.

ఈ దేశంలో ఓ పాలసీ లేదని, ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభం కలిగించే బీమాలే ఉన్నాయి తప్ప, రైతులకు లాభం చేసే బీమాలు, కేంద్ర ప్రభుత్వ పాలసీలు లేవని ఆయన అన్నారు. భారతదేశానికే కొత్త అగ్రికల్చర్ పాలసీ కావాలన్నారు. గతంలో జరిగిన నష్టాలకు సహాయం కోసం నివేదికలు పంపితే కేంద్రం నుండి సహాయం రాలేదని, అందుకే ఈసారి కేంద్రానికి నివేదిక పంపాలని అనుకోవట్లేదని సీఎం తెలిపారు. భగవంతుడు తెలంగాణకు ఆర్థిక శక్తి ఇచ్చాడని, కాబట్టి మా రైతులను మేమే కాపాడుకుంటామని, వంద శాతం మేమే ఆదుకుంటామని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మొక్కజొన్నకు అయితే ఎకరానికి రూ.3,333 లు, వరి చేల్లకు రూ. 5,400 లు, మామిడి తోటలకు రూ. 7,200 ఇస్తామని స్కీంలో ఉందన్నారు. ఇది ఏ మూలకు సరిపోదు కాబట్టి రైతులను మేమే ఆదుకుంటామని సీఎం కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఉచిత కరెంట్, ఉచిత నీళ్లు, వాటర్ సెస్ బకాయి రద్దు చేసి రైతులను ఆదుకోవడం వల్ల వ్యవసాయం ఇప్పుడిప్పుడే బాగుపడుతుందన్నారు. ఆ స్థితిని దెబ్బతీయనివ్వకూడదని, వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం కానివ్వమని సీఎం అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు నిరాశపడొద్దని, ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని ఆయన తెలిపారు. నష్టపరిహారం అనేది ప్రపంచంలో ఎవరూ ఇయ్యలేరని, రైతులు మళ్లీ పుంజుకుని, వ్యవసాయం చేసేందుకు వీలుగా సహాయ సహకారాలు అందించాలని, అందుకే ఎకరానికి 10వేలు ప్రకటిస్తున్నాన్ని వెంటనే వీటిని అందజేస్తామని ఆయన అన్నారు. స్థానిక మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కౌలు రైతులను కూడా ఆదుకుంటాం. ఈ డబ్బును నేరుగా రైతులకు ఇవ్వకుండా, ప్రతి రైతుతో పాటు కౌలు రైతులను కూడా పిలిపించి ఆదుకునేలా కలెక్టర్ కు ఆదేశాలిస్తామన్నారు. పంటకు పెట్టుబడి పెట్టింది కౌలు రైతులే కాబట్టి వాళ్లకు న్యాయం జరిగేలా చూస్తామని, జరిగిన నష్టానికి ఏ మాత్రం చింతించకుండా, రబ్బర్ బంతి తిరిగొచ్చినట్లుగా, భవిష్యత్తులో ఉన్నతమైన పంటలను పండించే ఆలోచనతో రైతులు ముందుకు పోవాలని, ఎట్టిపరిస్థితుల్లో ధైర్యాన్ని వీడొద్దని సీఎం రైతుల్లో భరోసా నింపారు. రాష్ట్రంలో పంట దెబ్బతిన్న 2.28 లక్షల ఎకరాలకు రూ. 228 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సీఎం ఈ సందర్భంగా ప్రకటించారు.



ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎంఓ కార్యదర్శి స్మితా సబర్వాల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, జోగినపల్లి సంతోష్ కుమార్, రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజ్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, రాములు నాయక్, మెచ్చ నాగేశ్వరరావు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బీజేపీతో దేశ భవిష్యత్తుకే ప్రమాదం..

- బీజేపీ విధానాలను ఎండగట్టేందుకే జన చైతన్య యాత్రలు
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కేవీ.రామిరెడ్డి



(నేలకొండపల్లి-కెరటం న్యూస్):

బిజెపి అనుసరిస్తున్న అసమర్ధ విధానాల ఫలితంగా దేశ భవిష్యత్తుకే ప్రమాదం పొంచి ఉందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఆయువు పట్టుగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి, వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి, దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని విమర్శించారు. ఇప్పటికే కేంద్ర బడ్జెట్లో వ్యవ సాయ రంగానికి 76 వేల కోట్ల రూపాయల నిధులను తగ్గించి ఎరువుల సబ్సిడీలను ఎత్తివేసి రైతులపై పెను భారాలను మోపిందన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేసేందుకు పూనుకుందన్నారు. విద్యా వ్యవస్థను కాషాయకరణ చేస్తూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాల్సిన విద్యార్థిని విద్యార్థులు యువతపై భూత వైద్యం జ్యోతిష్య శాస్త్రాలను బలవంతంగా రుద్దేందుకు ప్రయత్నిస్తుందన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రజా స్వామ్య యుతంగా అనేక చట్టాల రూపంలో పౌరుల స్వేచ్ఛ, హక్కులను సాధించుకుంటున్న దేశంలో రాజ్యాంగానికి మతసామరస్యానికి విరుద్ధంగా మన ధర్మ శాస్త్రాన్ని అమలు చేసి అనాగరిక చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో బిజెపి అనుసరిస్తున్న అత్యంత ప్రమాదకర విధా నాలను తిప్పికొట్టేందుకు, ప్రజలను చైతన్యవంతం చేసేందుకు, సంక్షేమం, సామాజిక న్యాయం, మతసామరస్యం, ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా జాతీయ పార్టీ పిలుపు మేరకు సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు టీములతో బస్సు యాత్రలను ప్రారంభించినట్లు తెలిపారు. అందులో భాగంగా ఈనెల 25న పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్ రావు సారథ్యంలో కొనసాగుతున్న బస్సు యాత్ర నేలకొండపల్లి మండల కేంద్రానికి ఉదయం 9 గంటలకు చేరుకుంటుందన్నారు. యాత్ర జయప్రదం కోరుతూ ఇప్ప టికే మండల వ్యాప్తంగా కరపత్రాల పంపిణీ, వాల్ పోస్టర్లు, మైకు ప్రచారం, ఇంటింటికి సిపిఎం పేరుతో విస్తృత ప్రచా రం నిర్వహించినట్లు తెలిపారు. ఈ యాత్ర సందర్భంగా మండల కేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు అన్ని వర్గాల ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకన్న, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి, సిరికొండ ఉమామహేశ్వరి, రాసాల కనకయ్య, మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, ఎడ్ల తిరుపతిరావు, బండి రామమూర్తి, పెద్దిరాజు నరసయ్య, మందడపు మురలీకృష్ణ, ఎరదేశి నరసింహారావు, భూక్య వీరు నాయక్, రాసాల నవీన్, శివరాజు పాల్గొన్నారు.

# దేశానికి బీజేపీ ప్రమాదం

**సమాజానికి కమ్యూనిస్టులు అవసరం**

**కష్టజీవులకు అండగా ఉండేది వారే**

**తమ్మినేని సూచనతో కౌలు రైతులకు పంట నష్టపరిహారమివ్వాలని సీఎం ఆదేశం**

**మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**మోడీకి క్షణం పరిపాలించే అర్హత లేదు**

**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**ఖమ్మంలో జనచైతన్య యాత్ర సభ సక్సెస్**







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

దేశానికి బీజేపీ రూపంలో తీవ్ర ప్రమాదం పొంచి ఉందనీ, శత్రువును ఐక్యంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్కుమార్ అన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా కష్టజీవులకు అండగా ఉండేది కమ్యూనిస్టులేనని స్పష్టం చేశారు. పంటలు దెబ్బతిన్న క్రమంలో నష్టాన్ని అంచనా వేయడానికి ఖమ్మం జిల్లాకు వచ్చిన సీఎం కేసీఆర్కు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం... సాగుదారులలో ఎక్కువగా కౌలు రైతులే ఉన్నారనీ, వారికి పంట నష్ట పరిహారం అందేలా చూడాలని సూచన చేశారన్నారు. వెంటనే కౌలు రైతులకు పంట నష్టపరిహారం అందేలా చూడాలని సీఎం ఆదేశించారని తెలిపారు. కార్పొరేట్ల కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలపై దాడి తీవ్రతరం చేస్తున్న తరుణంలో సమాజానికి కమ్యూనిస్టుల అవసరం ఉందని నొక్కి చెప్పారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తలపెట్టిన జనచైతన్య యాత్ర గురువారం ఖమ్మం నగరానికి చేరింది. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్రావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. నిరంతరం ప్రజల్ని చైతన్యపరుస్తూ కష్టజీవుల పక్షాన కమ్యూనిస్టులు నిలుస్తున్నారన్నారు. కార్మికుల, కర్షకుల కష్టాలు దగ్గరగా చూస్తూ వారికి న్యాయం చేయాలని కొట్లాడుతున్న తీరు ఎప్పటికీ ఆదర్శనీయమేనన్నారు. వారు న్యాయం ఉంటారనేది సహజ సూత్రమన్నారు. ఖమ్మం జిల్లాకు పూర్వ వైభవం రావాలనీ, వామపక్ష పార్టీల నేతలు చట్టసభలకు మళ్లీ రావాలని ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లాలో వామపక్షాలకు సీఎం కేసీఆర్ ఏ సీట్లు ఇచ్చినా తాము దగ్గరుండి గెలిపించుకుంటామన్నారు. ఖమ్మం జిల్లాను వామపక్షాలు-బీఆర్ఎస్ కంచుకోటగా మార్చాలన్నారు. తానూ కష్టజీవులకు అండగా ఉండే కుటుంబం నుంచే వచ్చాననీ, పేదలకు అండగా ఉంటానని హామీనిచ్చారు. మోడీ ప్రభుత్వ ప్రయివేటీకరణ విధానాలతో ఉన్న ఉద్యోగాలను కోల్పోతున్న పరిస్థితి ఉందన్నారు. దేశంలోని పోర్టులు, ఎయిర్పోర్టులు, రోడ్లు, సహజవనరులను గంపగుత్తగా మోడీ సర్కారు కట్టబెడుతున్నదని విమర్శించారు. ఎస్బీఐ, ఎల్బీసీ సంస్థలకు వేల కోట్ల రూపాయల కుచ్చుటోపీ పెట్టిన ఆదానీ ఆక్రమాలపై జేపీసీ ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. ఈడీ, సీబీఐ సంస్థలు దేశంలోని ప్రతిపక్షపార్టీల నేతలను వేధించేందుకు వాడుకుంటున్న తీరును వివరించారు. బీజేపీని వెనక్కి కొట్టేందుకు ఐక్యంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. మోడీకి దేశాన్ని క్షణం కూడా పరిపాలించే అర్హత లేదన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాల భర్తీ చొప్పున చూస్తే తొమ్మిదేండ్ల కాలంలో 18 కోట్ల ఉద్యోగాలు రావాల్సి ఉన్నదన్నారు. అలాగైతే దేశంలో నిరుద్యోగ సమస్య ఉండదన్నారు. కానీ, మోడీ పాలనలో నిరుద్యోగ రేటు గరిష్టస్థాయికి చేరిందన్నారు. తనను గెలిపిస్తే విదేశాల నుంచి 80 లక్షల కోట్ల రూపాయల నల్లధనాన్ని తెప్పించి ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. 2022 కల్లా అందరికీ ఇండ్లు కట్టిస్తామనీ, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని మోడీ సర్కారు నిండా ముంచిందని విమర్శించారు. అంబానీ, అదానీలకు మార్కెట్లు, వ్యవసాయాన్ని కట్టబెట్టేందుకు మూడు నల్ల చట్టాలు తెచ్చిందన్నారు. ఢిల్లీలో రైతులు సుధీర్ఘంగా పోరాటం చేసి మోడీ చేత క్షమాపణ చెప్పించారన్నారు. దేశాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెడతానన్న మోడీ ప్రపంచ దేశాల ముందు దేశగౌరవాన్ని తీస్తున్నారని విమర్శించారు. బీజేపీ నేతలు మతం, కులం, ఆహారపు అలవాట్ల పేరుతో దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. మోడీ సర్కారు రాజ్యాంగంపై దాడిని తీవ్రతరం చేసిందనీ, లౌకిక ప్రజాస్వామిక విలువలకు తూట్లు పొడుస్తున్నదని చెప్పారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్తలు మనుధర్మాన్ని రాజ్యాంగం అమలు చేయాలని చెప్పగా నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాన్ని అనుసరిస్తోందన్నారు. బీసీ కుల గణన చేసి వారికి రిజర్వేషన్లు పెంచాలని అన్ని పార్టీలు డిమాండ్ చేస్తుంటే బీసీ ప్రధాని అని చెప్పుకునే మోడీ కనీసం స్పందించడం లేదని విమర్శించారు. దేశంలోని ప్రతిపక్ష పార్టీల నేతల మీద ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నదన్నారు. వాటిని అడ్డం పెట్టుకుని బీజేపీలో చేరుతారా? జైలుకెళ్తారా? అని బెదిరిస్తున్న తీరును వివరించారు. అసలు ప్రొడక్షనే లేని అదానీ కంపెనీల ద్వారా అతనికి రూ.17 లక్షల కోట్ల ఆదాయం ఎట్లా పెరిగిందని ప్రశ్నించారు. ఆయనపై విచారణ ఎందుకు చేపట్టడం లేదని నిలదీశారు. మునుగోడులో బీజేపీ ఓటమి కమ్యూనిస్టుల వల్లనే సాధ్యమైందనీ, భవిష్యత్తులోనూ ఆ పార్టీని అడ్డుకుంటామని చెప్పారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ..మతం పేరిట ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీని దేశం నుంచి పారదోలటమే తమ లక్ష్యమన్నారు. వాల్మార్టు, డీమార్టు రాకతో ఖమ్మం నగరంలో చిరువ్యాపారులు, దుకాణదారులు జీవనోపాధిని కోల్పోతున్న క్రమాన్ని వివరించారు. మార్కెట్ వ్యవస్థ అంబానీ, అదానీ చేతుల్లోకి వెళ్తే సామాన్యులు బతకడమే కష్టం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య యాత్ర బృంద నాయకుడు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మి, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, సీఐటీయూ అఖిల భారత కోశాధికారి ఎం.సాయిబాబు, రాష్ట్ర నాయకులు బుర్రి ప్రసాద్, కోట రమేశ్, యర్రా శ్రీకాంత్, సీపీఐ, సీపీఐ(ఎం), బీఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గన్నారు.

# రైతు రుణమాఫీని సత్వరం పూర్తి చేయండి

**విఆర్ఎల సమస్యలను పరిష్కరించండి**

**సిపిఐ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికి సమస్యలతో కూడిన వినతి**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని గత ఎన్నికల్లో హామీ ఇచ్చినవిధంగా రైతులకు లక్ష రూపాయల రుణ మాఫీని వెంటనే పూర్తి చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) గురువారం ముఖ్యమంత్రి కేసిఆర్కు వినతి పత్రం సమర్పించారు. బోనకల్ మండలంలో అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించడానికి వచ్చిన ముఖ్యమంత్రికి సిపిఐ వినతి పత్రం అందజేసింది. రైతుల రుణ మాఫీ కోసం నాలుగేళు ్లగా ఎదురు చూస్తున్నారని తక్షణం రుణమాఫీకి



చర్యలు తీసుకోవాలని కోరారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పోడు సమస్య ప్రధానంగా ఉందని పోడు భూములకు పట్టాలు ఇచ్చే కార్యక్రమాన్ని వేగవంతం చేయడంతో పాటు ప్రతి పోడు రైతుకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని మొక్కజొన్నకు ఎకరానికి రూ. 50 వేలు, ఇతర పంటలకు రూ. 30 వేల చొప్పున పరిహారాన్ని అందించాలన్నారు. కౌలు రైతుల కోసం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలన్నారు. విఆర్ఎలతో పాటు రెండో ఏఎన్ఎం, ఈసిఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించి వారిని రెగ్యులర్ చేయాలని వినతి పత్రంలో కోరారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు రెగ్యులర్ స్కేల్ ఇవ్వాలని, పేపర్ లీకేజీ నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే పాషా, కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, కొండపర్తి గోవిందరావు, రామాంజనేయులు, రైతు సంఘం నాయకులు రాము తదితరులు ఉన్నారు.

## పెండింగ్ బిల్లుల సాధన కోసం రేపటి నిరసన ప్రదర్శనను జయప్రదం చేయండి- టీఎస్ యుటిఎఫ్

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నెల మొదటి తేదీనే వేతనాలు చెల్లించాలని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటినీ వెంటనే విడుద చేయాలని, బిల్లుల మంజూరీలో వరుసక్రమాన్ని పాటించాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని .....తదితర డిమాండ్లతో జిల్లా ఖజానా శాఖ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనలు నిర్వహించుచున్నామని కావున ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజర్కె నిరసన ప్రదర్శనలను విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ నాగమల్లేశ్వరావు, పారుపల్లి. నాగేశ్వరావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



## నాగరాణి కుటుంబానికి పొంగులేటి పరామర్శ

**- అండగా ఉంటానని హామీ**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం : ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నగరంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఇటీవల ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన నాగరాణి కుటుంబ సభ్యులను వేణుగోపాల్ నగర్ లోని వారి ఇంటి వద్ద పరామర్శించారు. చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఆర్థికసాయాన్ని అందజేసి భవిష్యత్తులోనూ నాగరాణి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట దుంపల రవి కుమార్, దుర్గ, ఉమ్మినేని కృష్ణ, చైతు, కొడాలి గోవిందరావు, మందడపు నాగేశ్వరరావు, అజ్మీరా అశోక్ నాయక్, జగన్, బందెల గోపి, వైకుంఠపు రంజిత్, తమ్మినేని కోటి, గొనగంటి బద్రి, ఓర్సు రవి తదితరులు ఉన్నారు.

# ప్రతి పక్షాలను అంతం చేసే కుట్ర జరుగుతోంది

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

### జిల్లా, నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో మౌన నిరసన

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

దేశంలో ప్రతి పక్షాలను అంతం చేసే కుట్ర జరుగుతోందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఆరోపించారు. రాహుల్ గాంధీ కి సూరత్ కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఆయన స్పందిస్తూ బీజేపీ విధానాలపై విరుచుకు పడ్డారు.ఏఐసీసీ ఆదేశానుసారం, టీ పీసీసీ, సీ ఎల్ పీ పిలుపు మేరకు గురువారం జిల్లా కాగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో గాంధీ చిత్ర పటం ముందు రెండు గంటల పాటు మౌన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ కి పెరిగిన ప్రజాదరణ తట్టుకోలేక బీజేపీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ కవ్వింపు చర్యలకు దిగుతుందని విమర్శించారు. రాహుల్ గాంధీ 2019 ఎన్నికల ప్రచారంలో భాగంగా మోడీ ఇంటి పేరు ప్రస్తావనే తీసుకురాలేదని రాహుల్ గాంధీ పై పన్నిన కుట్రలో భాగంగానే ఆయనపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను అలాంటి వ్యాఖ్యలు చేయలేదని కోర్టులో తాను చెప్పినప్పటికీ కోర్టు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ కుటుంబం పై నిందలు వేస్తే గాంధీ ని అవమానించడమే అని అన్నారు. రాహుల్ గాంధీ పై నిందలు మోపి బీజేపీ ప్రభుత్వం గాడ్సే వారసులని మరోసారి నిరూపించుకున్నారని ఎద్దేవ చేశారు. స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలు సైతం లెక్కచేయని పార్టీ కాంగ్రెస్ అని ఇటువంటి బెదిరింపులకు మా అధినాయకత్వం భయపడదని ఇకనైనా ఇటువంటి చర్యలు మాన ుకోవాలని హెచ్చరించారు. అనంతరం పాలేరు పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వర్ రావు గారు మాట్లాడుతూ..దేశంలో మునుపెన్నడూ లేని విధంగా ప్రతి పక్ష పార్టీలపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.బీజేపీ ప్రభుత్వం అధికార మధం పేరుతో రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిప డ్డారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. భారత దేశ పౌరులకు రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరికీ మాట్లాడే స్వేచ్ఛ ఇచ్చారని అది ఇప్పుడు ప్రభుత్వాలకు పెద్ద నేరంగా కనిపిస్తుందని అసహనం వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ లను దర్యాప్తు సంస్థలను వాడుకుంటూ ప్రశ్నించే వారిపై దాడులు చేయడం సిగ్గు చేటని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పై పెరుగుతున్న అభిమానాన్ని చూసి ఓర్వలేకనే సంబంధం లేని కేసుల్లో కాంగ్రెస్ అధినాయకత్వాన్ని ఇరుకిస్తుందని ఆరోపించారు. ఎన్ని కుత్రంత్రాలు పన్నినా రాహుల్ గాంధీ భయపడే నాయకుడు కాదని తెలిపారు. రాబోవు రోజుల్లో దేశంలో , రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విరితోపాటు రాష్ట్ర మైనారిటి నాయకులు బి యచ్ రబ్బాని,రాష్ట్ర యస్ టి నాయకులు బానోత్ రాజు,నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు ,లకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన భారతి చంద్రం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి,తలారి చంద్ర ప్రకాష్,గింజల నర్సి రెడ్డి, మద్ది వీరారెడ్డి, పట్టాభి,భూక్యా బాలాజీ నాయక్, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,నగర సేవాదళ్ అధ్యక్షులు %ాం% గౌస్,ఎంపీటీసీ నల్లమోతు లక్షయ్య,మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు,నూకారపు వెంకటేశ్వర్లు,దిరిశాల వేంకటేశ్వర్లు, కొట్టేముక్కల నాగేశ్వరావు, ఇబ్రహీం, గడ్డం వెంకటయ్య, భోజడ్ల సత్యనారాయణ, గడ్డి కొప్పుల ఆనందరావు,బీరెడ్డి రమేష్,, కాళంగి కనకరాజు,పూర్ణ,చింతల ఉపేందర్, మహామూద్, ముజాహిద్దీన్, రుకముద్దీన్, అబ్దుల్ అహద్, రంజాన్, పాషా, వాసిమ్, బచ్చలకూర నాగరాజు, యాదవల్లి నాగరాజు, పగికత్తుల సుదర్శన్, నారపోగు సుదర్శన్ ,పర్వత శ్రీనివాస్,రెంటాల ప్రసాద్, గోపి, తదితరనాయకులు పాల్గొన్నారు.



# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పువ్వాడ

### కనిపించిన నెలవంక

### రేపటి నుండి ఉపవాస దీక్షలు అచరించనున్న ముస్లింలు..

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ మాసం నేటి నుంచి ప్రారంభమయింది. రేపు (శుక్రవారం) నుండి దేశ వ్యాప్తంగా ముస్లింలు ఉపవాస దీక్షలు చేపట్టనున్న నేపద్యంలో ముస్లిం సోదర, సోదరులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు తేవాలని ఆకాంక్షించారు. రాష్ట్రానికి ప్రత్యేకమైన 'గంగ జమునా తెహజీబ్' మరింతగా పరిఢవిల్లాలన్నారు. దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రేపటి (శుక్రవారం) నుంచి నెల రోజుల పాటు ముస్లిం సోదరులు భక్తిశ్రద్దలతో కఠోర దీక్షతో ఉపవాసాలు ఉంటారని, తెల్లవారుజామున నుండి సాయంత్రం వరకు ఉపవాసం ఉండి ఇఫ్తార్‌తో ఉపవాస దీక్ష ముగుస్తుందన్నారు. ఉపవాసం ఆచరిస్తున్న వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు ప్రభుత్వం సాయంత్రం నమాజ్ అచరించుకోవడానికి వెసులుబాటు కల్పించిందని గుర్తు చేశారు. పరమ పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిన ఈ మాసంలో ప్రపంచంలోని ముస్లింలందరూ ఉపవాస దీక్షలో ఉంటారని మంత్రి పేర్కొన్నారు. ఈ మాసంలో భక్తిప్రపత్తులు, ఏకాగ్రత, ఆత్మను క్రమపద్ధతిలో ఉంచుకుని క్రమశిక్షణలతో ఉపవాస దీక్షలు కొనసాగిస్తారని వివరించారు. తెలంగాణ రాష్ట్రం మత సామరస్యానికి పెట్టింది పేరని మంత్రి పువ్వాడ తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అన్ని ధర్మాలను సమదృష్టితో చూస్తున్నారన్నారు. రంజాన్ పండుగను ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుతున్నామని తెలిపారు. మసీదులు, ఈద్గాల అభివృద్ధికి, మరమ్మతులకు నిధులిస్తున్నామన్నారు. పేదలకు దుస్తుల పంపిణీతో పాటు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పువ్వాడ వివరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర,సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎకరాకు రూ. 20 వేలు పరిహారం ఇవ్వాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోనకల్ మండల పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు తమ్మినేని వీరభద్రం ఈ సందర్భంగా పలు సమస్యలపై గురువారం వినతి పత్రం అందజేశారు. అకాల వర్షాలు, వడగల్లు, పిడుగులు పడటం వలన పెద్ద ఎత్తున పంటల నష్టం వాటిల్లిందన్నారు. 5 లక్షల ఎకరాలలో రూ 1250 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం ప్రాథమికంగా ప్రకటించిందన్నారు. కానీ వాస్తవం ఇందుకు రెట్టింపుగా ఉంటుందని తెలిపారు. ఈనెల 16 నుండి 20 వరకు కురిసిన అకాల వర్షాల వలన 25 జిల్లాలలో దాదాపు 7 లక్షల ఎకరాలలో పంటలు నష్టం వాటిని తెలిపారు. పసుపు, మిరప, జొన్న, నువ్వులు, పొద్దు తిరుగుడు, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. పండ్ల తోటలలో పుచ్చ, కర్బూజా, మామిడి పంటల దెబ్బతిన్నాయన్నారు. గొర్రెలు, మేకలు, ఎద్దులు, పిడుగులు వలన చనిపోయాయన్నారు. పిడుగు పడి కొత్తగూడెం మండలంలో ధరమ్ సోత్ శంకర్ మరణించాడని తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న, వరి, బొప్పాయి, మామిడి తోటల సుమారు 90,000 ఎకరాలలో పంటలకు తీవ్ర నష్టం జరిగినట్లు తెలిపారు. పిడుగు పడి 1500 కోళ్లు



మరణించాయన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో పిడుగు పడి మూడు గ్రామాలలో 13 దుక్కిటేట్లు మరణించాయని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. నష్టం మొత్తం గా రెండువేల కోట్లుగా ఉంటుందని తెలిపారు. కోతకు వచ్చిన పంటలు చేతికి రాకుండా పోయాయని తెలిపారు. వరి, మొక్కజొన్న , మిరప, పసుపు పంటలకు వేలకోట్లలో పెట్టుబడులు పెట్టి అన్నదాతలు నష్టపోయారన్నారు. రాష్ట్రంలోనే మొక్కజొన్న విస్తీర్ణంలో 30 శాతం నష్టం జరిగినప్పటికీ 43, 424 మందికి చెందిన 57,855 ఎకరాలు మాత్రమే నష్టం జరిగినట్లు అధికారులు ప్రకటించడం బాధాకరమన్నారు. వాస్తవ గణాంకాలు సేకరించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఇదే సంవత్సరం వానాకాలంలో 12 లక్షల ఎకరాలలో పంటలు దెబ్బతిన్నాయన్నారు. అందులో ఏడు లక్షల ఎకరాలలో పత్తి పంట దెబ్బతిన్నదన్నారు. ఆరుగురు రైతుల మరణించారన్నారు. వరి, పత్తి దిగుబడులు సగానికి సగం తగ్గాయి అన్నారు. మంత్రులు పర్యటించి వచ్చారన్నారు. 15 ఫైనాన్స్ కమిషన్ కింద కేటాయించిన 629 కోట్లు కూడా విడుదల చేయలేదన్నారు. తెలంగాణలో వడగండ్ల వానలు పరిపాటిగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం విపత్తు సహాయం కింద 2023 మార్చి 14న రూ.1816 కోట్లు విడుదల చేసిందన్నారు. కానీ అందులో తెలంగాణకు రూపాయి సహాయం కూడా ఇవ్వలేదని తెలిపారు. 2022-23 సంవత్సరం లో వానాకాలం, యాసంగి కలిపి నాలుగు వేల కోట్లు రైతులకు నష్టం వాటిల్లిందని ఆ విన్నపత్రంలో కోరారు. ప్రధానంగా కౌలు రైతుల తీవ్రంగా నష్టపోయారని, నేరుగా పంటల సాగు చేసిన కౌలు రైతులకే పరిహారం చెల్లిం చాలని వినతి పత్రంలో ముఖ్యమంత్రిని కోరారు.

కేంద్ర ప్రభుత్వం దీనిని ప్రకృతి వైపరీతంగా పరిగణించి తక్షణ సహాయం క్రింద తెలంగాణ రాష్ట్రానికి రెండు వేల కోట్లు మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రం పై ఒత్తిడి తీసుకు రావాలని ఆ వినతి పత్రంలో కోరారు. ప్రభుత్వం నష్టపోయిన పంటలన్నింటిని వెంటనే సమగ్రంగా సర్వే చేయించాలని, ఆహార పంటలకు ఎకరాకు 20,000 రూపాయలు వాణిజ్య పంటలకు ఎకరాకు 40,000 రూపాయలు చొప్పున పరి హారం ఇవ్వాలని ఆ వినతిపత్రంలో కోరారు. నష్టపోయిన ఇండ్లు, పశువులకు కూడా పరిహా రం చెల్లించాలని తమ్మినేని వీరభద్రం ముఖ్యమంత్రి కేసీఆర్ కు అందజేసిన వినతి పత్రంలో కోరారు.

# ఏజెన్సీలోని విద్యకు క్రీడాకారులకు ఎప్పుడు నా సహకారం ఉంటుంది.. కోర్స వెంకటేశ్వర్లు

**కెరటం న్యూస్ 23 దుమ్ముగూడెం**



ఏజెన్సీ ప్రాంతంలో క్రీడాకారులకు అన్ని విధాల నేను సహకారం అందిస్తానని కొరస వెంకటేశ్వర్లు కె.వి అన్నారు దుమ్ముగూడెం మండలంలో మొల కపాడు ప్రాథమిక హాస్పటల్ క్రీడా మైదానంలో గత 15 రోజులుగా నిర్వహిస్తున్నటువంటి క్రీడా పోటీలు ఈరోజు ఫైనల్ మ్యాచ్ జరిగింది ఈ మ్యాచ్కి ముఖ్య అతిథిగా బహుమతి దాత కొరస వెంకటేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలోని క్రీడాకారులకు చదువు కొరకు ఆటల కొరకు ఎప్పుడు నా సహకారం ఉంటుందని అన్నారు తను కూడా మారుమూల గ్రామం నుంచి చదివి ఉద్యోగరీత్యా హైదరాబాదులో ఉన్నానని ఏజెన్సీలోని ఎవరైనా చదువు కొరకు ముందుకొస్తే సహాయం ఎప్పుడూ అందిస్తానని తెలిపారు మండల కేంద్రంలోని ఇంత గొప్పగా క్రీడా పోటీలు నిర్వహించి ఎన్ని టీమ్స్ పాల్గొంటాయని ఎప్పుడు అనుకోలేదని డిపిఎల్ ఎంతో గొప్పగా నిర్వహించిన కమిటీ సభ్యులకి అభినందనలు తెలిపారు ముందు ముందు మండలంలోని యువతకు ఎప్పుడు ఏ అవసరం కావాలన్నా అన్ని విధాల తను సహకారం అందిస్తానాని భరోసా ఇచ్చారు ఈ టోర్నమెంట్ కి మొదటి బహుమతిగా శ్రీనగర్ కాలనీ జట్టు విజయం సాధించగా విజేత టీం కి 30 వేల రూపాయల నగదు తో పాటు సీల్డ్ రెండో బహుమతిగా బైరగులపాడు జట్టు 20000 రూపాయలు నగదు మరియు సీల్డ్ ని ఆయన చేతుల మీదుగా అందించారు ఈ టోర్నమెంట్ కి బెస్ట్ బ్యాట్స్మెన్ గా సమ్మయ్య బెస్ట్ బౌలర్ గా చిన్ను మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కి హరి ఎన్నికయ్యారు ఆహ్వానిత టీమ్స్ లో భాగంగా పోలీస్ టీం విన్నర్ గా నిలవగా విజేతలకు బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తెల్లం సీతమ్మ ఎంపీపీ రేసు లక్ష్మి ఎస్సై రవికుమార్ టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాముడు ఏ టి ఏ రాష్ట్ర అధ్యక్షులు జయ బాబు ఆదివాసి నాయకులు నాగేశ్వరరావు కామరాజు మల్లు దొర నిర్వాహ కమిటీ సభ్యులు రఘు హేమంత్ ప్రదీప్ నేతాజీ పవన్ తదితరులు పాల్గొన్నారు

# ఉభయ సభలను కుదిపేసిన అదానీ సంక్షోభం

**జేపీసీ కి బీఆర్ఎస్, విపక్షాల పట్టు**

**కొనసాగిన వాయిదాల పర్వం**

**పార్లమెంట్ వన్ గేటు వద్ద నినాదాలతో పెద్ద ఎత్తున ధర్నా**

**ప్లకార్డులతో సభ్యులు చేసిన నినాదాలతో మార్మోగిన పార్లమెంట్**

**జేపీసీ కి నామ నాగేశ్వరరావు డిమాండ్**

**వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు : నామ నాగేశ్వరరావు**

**వాయిదాలు వద్దు....**

**జేపీసీ కావాలి : నామ**





**న్యూఢిల్లీ, మార్చి 23,కెరటం న్యూస్**

బీఆర్ఎస్ ఎంపీల నిరంతర ఆందోళనతో గురువారం కూడా అదానీ అంశంపై పార్లమెంట్ ఉభయ సభలు స్తంభించాయి.లోక్ సభ ప్రారంభం కాగానే ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది.అదానీ అంశంపైసంయుక్త పార్లమెంటరీ కమిటీని వేయాల్సిందేనని పట్టుపట్టి డిమాండ్ చేస్తూ ఎంపీలు చేసిన నినాదాలతో పార్లమెంట్ మార్మోగింది. దీంతో స్పీకర్ ఉభయ సభలను వాయిదా వేయగానే , ఎంపీలంతా నామ నాగేశ్వరరావు నాయకత్వంలో పార్లమెంటు ఒకటో నెంబర్ గేట్ వద్దకు చేరుకుని విపక్షాలతో కలసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని, ఆందోళన కొనసాగించారు. కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ అదానీ సంక్షోభం ఉభయ సభలనూ ఇన్ని రోజులుగా కుదిపేస్తున్నా కేంద్ర ప్రభుత్వా నికి పట్టకపోవడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అయినా సరే జెపిసి వేసేంతవరకు రెట్టింపు ఉత్స హంతో ఆందోళన కొనసాగిస్తామని నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఇప్పటికైనా మోదీ దిగొచ్చి అదానీ అంశంపై జేపీసీ వేసి, ఉభయ సభల్లో చర్చకు అనుమ తించాలని నామ డిమాండ్ చేశారు. ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని అన్నారు.దేశ ప్రజలకు కావాల్సింది సభలు వాయిదా కాదని , అదానీ అంశంపై జేపీసీ సభల్లో చర్చ అని నామ పేర్కొన్నారు.

# కొవ్వూరు రైల్వే లైన్ సంగతేమిటో తేల్చండి

**కొత్త రైల్వే ప్రాజెక్టుల ప్రతిపాదనలు ఏవి?**

**కొత్తగా ఎన్ని రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేశారు?**

**లోక్ సభలో రైల్వే ప్రాజెక్టులపై బీఆర్ఎస్ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు లిఖితపూర్వక ప్రశ్న**



**న్యూఢిల్లీ, మార్చి 23,కెరటం న్యూస్**

దేశ వ్యాప్తంగా కొత్తగా ప్రతిపాదించిన, మంజూరు చేసిన కొత్త రైల్వే ప్రాజెక్టుల వివరాలను రాష్ట్రాల వారీగా తెలియజేయాలని లోక్ సభలో బీఆర్ఎస్ పార్టీ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు గురువారం లోక్ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని లిఖితపూర్వకంగా కోరారు. అదే విధంగా తెలంగాణలో భద్రాచలం రోడ్డు - సత్తుపల్లి రైల్వే మార్గానికి సంబంధించి ఇప్పటి వరకు సాధించిన పురోగతిని వివరించాలని కోరారు. ఈ రైలు మార్గానికి ఎన్ని నిధులు కేటాయించారో వెల్లడించాలన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పుణ్యక్షేత్రాలు, భద్రాచలం పుణ్యక్షేత్రం, అంతర్గత గిరిజన ప్రాంతాలు, పారిశ్రామిక ప్రాంతాలను అనుసంధానించే ఈ రైలు మార్గాన్ని కొవ్వూరు వరకు పొడిగించే అవకాశం ఉందా? అని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తెలియజేయాలని నామ నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు. అయితే భద్రాచలం రోడ్ - కొవ్వూరు రైల్వే లైన్ కోసం తాను ఎన్నో ఏళ్లుగా నామ నాగేశ్వరరావు పోరాడుతున్న విషయం తెలిసిందే. ఈ రైల్వే లైన్ కోసం ఎన్నో సార్లు ప్రధాన మంత్రిని,రైల్వే మంత్రిని కలసి, లేఖలు అందజేయడం జరిగింది. ఫలితంగా సత్తుపల్లి వరకు రైల్వే మార్గాన్ని పూర్తి చేసి, ప్రారంభించిన కేంద్రం కొవ్వూరు వరకు రైల్వే లైన్ ను పొడిగించకుండా కాలయాపన చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని నామ పేర్కొన్నారు.ఈ విషయమై కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్ సమాధానం ఇస్తూ రైల్వే ప్రాజెక్టులను రాష్ట్రాల వారీగా కాకుండా జోన్ల వారీగా మంజూరు చేయడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను రైల్వే వెబ్సైట్లో పొందుపర్చినట్లు చెప్పుకొచ్చారు. భద్రాచలం రోడ్ - సత్తుపల్లి రైల్లే లైన్ ఇప్పటికే ప్రారంభించడం జరిగిందన్నారు. భద్రాచలం రోడ్ - కొవ్వూరు రైల్వే లైన్ ప్రాజెక్టుకు అయ్యే ఖర్చులో కొంత పంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, పెండింగ్ లో ఉందన్నారు. భూసేకరణ, అటవీ శాఖ క్లియరెన్స్, సహ భాగస్వామ్యం,అందుకు సంబంధించిన వాటా మొత్తాన్ని జమ చేయడం, చట్టబద్ధమైన అనుమతులు, భౌగోళిక పరిస్థితులు తదితర అంశాలపై ఆధారపడి కొత్త ప్రాజెక్టులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కానీ మంత్రి సమాధానంలో కొత్త ప్రాజెక్టుల వివరాలు, ప్రతిపాదిత ప్రాజెక్టులు, నిధుల వివరాలు అడిగితే వెల్లడించలేదని నామ నాగేశ్వరరావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

**కెరటం న్యూస్ మార్చి 23 దుమ్ముగూడెం**

మండల పరిధి వలస ఆదివాసి గ్రామమైన గద్దమడుగు గ్రామంలో 141 సి ఆర్ పి ఎఫ్ బెటాలియన్ ఆధ్వర్యంలో గురువారం మెడికల్ క్యాంపు నిర్వహించారు డి.ఎస్.పి కె ఎమ్ రేవతి అర్జున్, (అసిస్టెంట్ కమాండెంట్) దుమ్ముగూడెం సి ఐ దోమల. రమేష్ సి ఆర్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ ఆర్ కె చౌరాసియా ల అధ్వర్యంలో నిర్వహించిన ఈ మెడికల్ క్యాంపులో గద్దె మడుగు గ్రామం కు చెందిన ఆదివాసీలకు 100 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు ఈ సందర్భంగా యువత లో క్రీడా నైపుణ్యాన్ని పెంచడం కోసం వాలీబాల్ స్పోర్ట్స్ కిట్స్, క్యారం బోర్డ్స్ ,చేస్ బోర్డ్స్ పంపిణీ చేశారు

# లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా పూర్తి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం ఖమ్మం, నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ, సుడా పరిధిలో లే-అవుట్ ఆమోదం కొరకై అందిన (11) దరఖాస్తులను కమిటీ సమావేశంలో పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో లే-అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, నీటి పారుదల, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను 21 రోజుల లోపు ఆయా శాఖలకు సంబంధించిన అనుమతులను జారీచేయాలని, తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు



నాటాలన్నారు. అనుమతులు జారీకి సంబంధిత శాఖాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన పిదపనే అనుమతులు జారీచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. లేఅవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్ధంగా సమగ్ర ప్రణాళికబద్ధంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, శిక్షణ కలెక్టర్ రాధిక గుప్తా, ఇరిగేషన్ సి.ఇ. శంకర్ నాయక్, రెవిన్యూ డివిజనల్ అధికారి రవీంద్రనాథ్, జిల్లా పంచాయతీ అధికారి అప్పారావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఎ.డి. శ్రీనివాసులు,ఎస్. ఇ. అర్ అండ్ బి. లక్ష్మన్, పంచాయితీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కె.వి.కె. శ్రీనివాస్, మధిర, వైరా, మునిసిపల్ కమీషనర్లు రమాదేవి, అనిత, ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్, వైరా రఘునాథపాలెం, తహశీల్దార్లు శైలజ,సుమ, అరుణ నరసింహారావు, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.